


తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

హైదరాబాద్ fb.com/vaartha

PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

19-8-2022 శుక్రవారం సంపుటి : 28 సంచిక : 200, పేజీలు : 10+4 వెల : 6.50



రాయ్‌గఢ్ తీరానికి ఆయుధాలతో పడవ 5లో

సినిమా షూటింగ్‌లు త్వరలో మొదలు 6లో


# కితాబిచ్చి మతలబా?

కేంద్రాన్ని కెసిఆర్ ఎండగడుతున్నందుకే కాళేశ్వరంపై విమర్శలు

ప్రధాని మోడీ, గడ్కరీ, మసూద్, రాజవ్ కితాబిచ్చిన వాళ్లే

కాళేశ్వరానికి అనుమతులిచ్చింది మీరే, అప్పులు ఇచ్చింది మీరే

2 పంప్‌హౌజ్‌లు మునిగితే మొత్తం మునిగిందని గోబెల్స్ ప్రచారం

నీట మునిగిన పంపులను పునరుద్ధరించే బాధ్యత పూర్తిగా ఏజెన్సీదే

కేంద్ర మంత్రి షెకావత్ విమర్శలకు మంత్రి హరీశ్‌రావు కౌంటర్



గురువారం టిఆర్‌ఎస్ భవన్‌లో మీడియాతో మంత్రి హరీష్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఆగస్టు18:** కేంద్ర ప్రభుత్వ నిజ స్వరూపాన్ని సిఎం కెసిఆర్ ఎండగడుతుంటే బిజెపి నేతలకు కడుపుమండుతోందని, కాళేశ్వరానికి కితాబిచ్చిన వాళ్లే ఇప్పుడు ఏదో మతలబు ఉందంటున్నారని ఆర్థిక,వైద్య శాఖల మంత్రి టి.హరీశ్‌రావు దుయ్యబట్టారు. కాళేశ్వరం ప్రాజెక్టుపైకేంద్ర జలశక్తి శాఖ మంత్రి గజేంద్రసింగ్ షెకావత్ బాధ్యతా రాహిత్యంగా మాట్లాడారని, దీనిని ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. గురువారం సాయంత్రం టిఆర్‌ఎస్‌ఎల్పీ కార్యాలయంలో ≫7



## సర్దార్ పాపన్నగౌడ్ వీరత్వానికి ప్రతీక

-సిఎం కెసిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు18:** సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ తెలంగాణ వీరత్వానికి,పరాక్రమానికి ప్రతీక అని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు పేర్కొన్నారు. సబ్బండ వర్గాల ఆత్మ గౌరవ స్ఫూర్తిగా నిలిచిన సర్వాయి పాపన్న వీరగాథను,పాపన్న జయంతి(ఆగస్ట్ 18) సందర్భంగా సిఎం కెసిఆర్ స్మరించుకున్నారు. ఆనాటి సమాజంలో నెలకొన్న నిరంకుశ రాజరిక ≫7

# 'విద్యుత్' వేటు!

పవర్ ఎక్స్ఛేంజీలో విద్యుత్ కొనుగోలుపై

తెలంగాణ సహా 13 రాష్ట్రాలపై నిషేధం

పెండింగ్ బకాయిల మొత్తం రూ.5,085 కోట్లు

అత్యధికంగా రూ.1,380.96 కోట్లతో తెలంగాణ

అర్ధరాత్రి నుంచే అమలు మొదలు



**హైదరాబాద్, అగస్టు 18, ప్రభాతవార్త:** బకాయిలు చెల్లించని కారణంగా పవర్ ఎక్స్ఛేంజీలో పాల్గొనకుండా తెలంగాణతో సహా 13 రాష్ట్రాలు నిషేధించబడ్డాయి. ఆయా రాష్ట్రాల డిస్కంలు కరెంట్ కొనుగోలు చేసినందుకుగాను జాతీయ విద్యుత్ పంపిణీ సంస్థలకు చెల్లించాల్సిన 5,085 కోట్ల రూపాయల మేర పెండింగ్ బకాయిలు ఉన్నాయి. పవర్ ఎక్స్ఛేంజీలో విద్యుత్ కొనుగోలు చేసే అవకాశం ఈ రాష్ట్రాలకు లభించదు. ఈ 13 రాష్ట్రాల్లో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, మధ్యప్రదేశ్, మిజోరం, జార్ఖండ్, బీహార్, రాజస్థాన్, మహారాష్ట్ర, కర్నాటక, చత్తీస్‌గఢ్ ఉన్నాయి. వీటిపై ఈ నెల 19వ తేదీ అంటే గురువారం అర్ధరాత్రి నుండి పవర్ ఎక్స్ఛేంజీలో విద్యుత్‌ను కొనుగోలు చేయకుండా నిషేధం అమల్లోకి రానున్నాయి. ఇందువల్ల ఆయా రాష్ట్రాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడే అవకాశాలు ఉన్నట్లు అధికారవర్గాలు భావిస్తున్నాయి. దజనుకు పైగా రాష్ట్రాలు కలిసి విద్యుత్ కొనుగోలు చేసే విషయమై నిషేధం విధించడం ఇదే తొలిసారి. ఆయా రాష్ట్రాల విద్యుత్ పంపిణీ సంస్థలు (డిస్కంలు) జాతీయంగా ఉన్న విద్యుత్ ఉత్పత్తి సంస్థలకు (జెన్‌కో) బకాయిలు చెల్లించనందుకు ఈ నిషేధం విధించారు. కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ రూపొందించిన నిబంధనల ఫలితంగా ఈ నిషేధం విధించబడిందని సంబంధిత అధికారవర్గాలు వెల్లడించాయి. కొత్త లేట్ పేమెంట్ సర్‌చార్జ్ (ఎల్‌పిఎస్) నిబంధనల ప్రకారం ఈ చర్య తీసుకున్నట్లు కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ అధికారులు వెల్లడిచారు. కొత్త లేట్ పేమెంట్ సర్‌చార్జ్ నియమాల ప్రకారం ఏడు నెలలకు పైగా పెండింగ్ బకాయిలు చెల్లించకుంటే వపర్ ఎక్స్ఛేంజీల నుండి డిస్కంలు విద్యుత్‌ను కొనుగోలు చేయకుండా నిరోధించబడ్డాయి. అధిక బకాయిలు ఉన్న డిస్కంల కోసం వపర్ మార్కెట్‌లోని అన్ని ఉత్పత్తులలో విద్యుత్ కొనుగోలు, అమ్మకం లావాదేవీలు పరిమితం చేయబడ్డాయని అధికారవర్గాలు తెలిపారు. రాష్ట్రాల వారీగా పెండింగ్‌లో ఉన్న విద్యుత్ బకాయిలు ఈ విధంగా ఉన్నాయి. తెలంగాణరాష్ట్రం 1,380.96 కోట్లరూపాయలు, తమిళనాడు రాష్ట్రం 926.16 కోట్ల రూపాయలు, రాజస్థాన్ 500.66కోట్లరూపాయలు, జమ్ము కశ్మీర్ 434.81 కోట్ల రూపాయలు, ఆంధ్రప్రదేశ్ 412.69 కోట్ల రూపాయలు, మహారాష్ట్ర 381.66 కోట్ల రూపాయలు,కర్ణాటక 355.20 కోట్ల రూపాయలు, మధ్యప్రదేశ్ 229.11 కోట్ల రూపాయలు, జార్ఖండ్ 214.47 కోట్ల రూపాయలు, బీహార్ 173.50 కోట్ల రూపాయలు, ఛతీస్‌గడ్ 27.49 కోట్ల రూపాయలు, మణిపూర్ 29.94 కోట్ల రూపాయలు, మిజోరం రాష్ట్రం 17.23 కోట్ల రూపాయల మేర పవర్ ఎక్స్ఛేంజ్‌కు బకాయిలు పడ్డాయి.కాగా ఈ వార్త ≫7



## కరోనా సమాచారం

**ప్రపంచంలో**

మొత్తం బాధితులు 59.83 కోట్లు

మరణాలు-64.64 లక్షలు

**దేశంలో**

తాజా కేసులు - 12,608

మరణాలు - 72

రాష్ట్రంలో కొత్తగా

**435 కేసులు**

మృతులు జీరో

7లో

# రాముడు వదలిన బాణం మోడీ

గడీల పాలనకు పాడె కడతాం

జనగామలోని కబ్జాలను కదిలిస్తాం

బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ:** ప్రజాసంగ్రామ యాత్ర ద్వారా టీఆర్‌ఎస్ కూకటివేళ్లు వదిలించి తెలంగాణ గడ్డపై కాషాయపు జెండా ఎగురవేస్తామని, తెలంగాణ ప్రాంతంలో టీఆర్‌ఎస్ నాయకులు చేతులలో కబ్జాకు గురైన భూములను వెనక్కి తెస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో ఇస్తున్న సంక్షేమ పథకాల్లో బీజేపీ ప్రభుత్వం ఇస్తుంటే మేమిస్తున్నామని భారతీయ జనతాపార్టీ కార్యకర్తను అడ్డుకునేందుకు ప్రయత్నిస్తే శ్రీరాముని రూపంలో తాను వస్తానని అన్నారు. భారతీయ జనతాపార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజాసంగ్రామ యాత్ర గురువారం సాయంత్రం జనగామ చౌరస్తాకు చేరుకుంది. బీజేపీ జిల్లా అధ్యక్షులు దశమంత్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన బహిరంగసభలో బండి సంజయ్ మాట్లాడుతూ హిందూవులు ఒక్కటైతే తెలంగాణలో ఏజెండా మిగలదని అన్నారు. హిందూ ధర్మంకోసం బీజేపీ పనిచేస్తుందన్నారు. కేసీఆర్‌కు తెలంగాణపై కాదు పాకిస్తాన్, చైనాపై ప్రేమ ఉందని ఎద్దేవా చేశారు. నీళ్ల నియామకాలు, నిధులకోసం తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేసుకుంటె అవేమి అమలు చేయకుండా ఫామ్‌హౌస్‌లో కులుకుతున్నారని విమర్శించారు. తెలంగాణప్రాంతంలో రెండు లక్షల నలభైవేల డబుల్‌బెడ్‌రూం ఇండ్లు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిందన్నారు. దళితబంధు పేరిట దళితులను మోసం చేసేందుకే తప్ప ఏమి ఒరగబెట్టేది లేదన్నారు. సచివాలయం నిర్మాణం పేరుమీద కమీషన్లు తీసుకునేందుకే మొదలుపెట్టారన్నారు. సచివాలయ నిర్మాణం కట్టేది కేసీఆర్‌పేరు ఉండేందుకు మాత్రమే చేశారు. తెలంగాణ రాష్ట్రం సిద్ధించడం కోసం 1400మంది బలైతే ఏ ఒక్క కుటుంబాన్ని పలకరించని ముఖ్యమంత్రికి సిగ్గుండాలన్నారు. పేదోళ్ల బలిదానంఅయితే పెద్దోళ్ల రాజ్యమేలుతున్నారని ఎద్దేవా చేశారు. దేశం మొత్తం కరోనాతో విలవిలలాడుతుంటే ఉచితంగా వ్యాక్సిన్‌కోసం నరేంద్రమోడీ ఆదుకున్నాడని అన్నారు. తెలంగాణ సంక్షేమ పథకాలకు అందించే ప్రతీ పైసా మోడీ ద్వారానే వస్తుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రం కోసం అమరులైతుంటే చూసి బీజేపీ పార్టీ పార్లమెంట్‌లో బిల్లు పెడతానంటే భయపడి కాంగ్రెస్ బిల్లు పెట్టిందన్నారు. పార్లమెంట్‌లో బిల్లు ప్రవేశపెట్టే సమయంలో కేసీఆర్ ఎక్కడున్నాడో తెలంగాణ ప్రజలకు తెలుసునన్నారు. తెలంగాణ ప్రజలకు ఉద్యోగాలు ఇవ్వకుండా కేసీఆర్‌కుటుంబంలోని అన్ని పదవులు అనుభవిస్తున్నారని ఎద్దేవా చేశారు. 7సంవత్సరాలుగా ఏళుతున్న ముఖ్యమంత్రి తెలంగాణ ప్రాంతంలో పాదయాత్ర చేయాలని అన్నారు. తెలంగాణ ప్రజల కష్టాలు తెలుసుకోవడానికి కుటుంబాలకు దూరమవుకుంటు ప్రజల బాగోగులు చూసుకుంటున్నామన్నారు. మోడీ వంటి నిజాయితీ పాలన తెలంగాణ రాష్ట్రంలో రావాల్సి ఉందన్నారు.



గురువారం జనగామ బహిరంగ సభలో మాట్లాడుతున్న బండి సంజయ్

# ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల తనిఖీలు

30 టీమ్‌లతో ప్రారంభించిన జెఎన్‌టియు

**హైదరాబాద్, ఆగస్టు 18, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీలకు జేఎన్‌టీయూ అనుబంధ గుర్తింపు ప్రక్రియకు సంబంధించిన తనిఖీలు గురువారం నుంచి ప్రారంభమయ్యాయి. జేఎన్‌టీయూ రాష్ట్రంలోని ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీలకు అనుబంధ గుర్తింపు ఇవ్వడానికి ఫ్యాక్ట్ ఫైండింగ్ కమిటీ(ఎఫ్ఎఫ్‌సీ) తనిఖీలను గురువారం నుంచి ప్రారంభించింది. గురువారం మొదటి రోజు 30 టీమ్‌లతో తనిఖీలను నిర్వహించారు. నేటి(శుక్రవారం) నుంచి టీమ్‌ల సంఖ్యను పెంచి ఈ నెల 22 లోపుగా గుర్తింపు ప్రక్రియను పూర్తి చేయాలని వర్సిటీ ప్రణాళికను రూపొందించింది. శుక్రవారం నుంచి 40 నుంచి 45 టీమ్‌లతో తనిఖీలను చేపట్టాలని అధికారులు నిర్ణయించినట్టు తెలిసింది. తనిఖీల్లో భాగంగా ప్రధానంగా ఆయా కాలేజీల్లో సిబ్బంది, గ్రీవెన్‌సెస్‌లను ప్రధానంగాచూడనున్నారు. అలాగే కొత్త కోర్సులను ప్రవేశ పెట్టిన కాలేజీల్లో ఆ కోర్సుకు సరిపడా ల్యాబ్స్, గ్రంధాలయాలు, బోధనా సిబ్బంది తదితర అంశాలను పరిశీలిస్తున్నారు. తనిఖీలను ఈనెల 22లోపు పూర్తి చేయడానికి జేఎన్‌టీయూ ప్రణాళికను సిద్ధం చేసుకుంది. రాష్ట్రంలోని ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీలకు అనుబంధ గుర్తింపు ఇవ్వకముందే ఎంసెట్-2022 ఇంజనీరింగ్‌కు సంబంధించిన షెడ్యూల్‌ను జారీ చేశారు. రాష్ట్రంలోని ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీలకు జేఎన్‌టీయూ అనుమతి ఇచ్చిన తరువాత ఎంసెట్ కౌన్సెలింగ్‌ను నిర్వహిస్తే విద్యార్థులకు ఇబ్బంది ఉండేది కాదు. కానీ రాష్ట్రంలోని ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీలకు అనుమతి ఇవ్వకపోయినప్పటికీ ఈ నెల 21 నుంచి ఎంసెట్ ఇంజనీరింగ్ కౌన్సెలింగ్‌ను కొనసాగించడానికి షెడ్యూల్‌ను జారీ చేశారు. 23 నుంచి వెబ్ ఆప్షన్లకు అవకాశమిచ్చారు.

ఈ నేపథ్యంలో జేఎన్‌టీయూ రాష్ట్రంలోని ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల తనిఖీలను ఈ నెల 22లోగా పూర్తి చేసి వాటికి అనుబంధ గుర్తింపును ఇవ్వడానికి చర్యలు తీసుకుంటోంది. అఖిల భారత సాంకేతిక విద్యా మండలి(ఏఐసీటీఈ) రాష్ట్రంలోని 168 ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీలకు అనుమతి ఇచ్చింది. కానీ జేఎన్‌టీయూకి మాత్రం తమకు 2022-23లో అనుబంధ గుర్తింపుకావాలని కేవలం 148 ప్రైవేటు ఇంజినీరింగ్ కాలేజీలు మాత్రమే దరఖాస్తు చేసుకున్నట్టు యూనివర్సిటీ అధికారులు తెలిపారు. ఈ నేపథ్యంలో జేఎన్‌టీయూ ఆయా కాలేజీలకు మాత్రమే ఈ ఏడాది అనుబంధ గుర్తింపును ఇవ్వాల్సి ఉంటుంది.

## వీఆర్‌ఎల సమ్మెతో రెవెన్యూ సేవలకు బ్రేక్

క్షేత్ర స్థాయిలో నత్తనడకన భూ సంబంధిత విచారణ

**హైదరాబాద్, ఆగస్టు 18, ప్రభాత వార్త:** గత 24 రోజులుగా వీఆర్‌ఏల సమ్మెతో రెవెన్యూ శాఖలో క్షేత్ర స్థాయిలో సేవలకు అంతరాయం కలుగుతోంది. తహసీల్దారు కార్యాలయాల నుంచి జారీ కావాల్సిన ధ్రువీకరణ పత్రాలు, భూ సంబంధిత విరాచణ ప్రక్రియలు నత్తనడకన సాగుతున్నాయి. రెవెన్యూ శాఖలో కింది స్థాయి ఉద్యోగులుగా ఉంటూ సమగ్ర కుటుంబ సర్వే, రైతుబంధు, దళిత బంధు, వంటి ప్రభుత్వ సర్వేలతో పాటు ప్రభుత్వం అమలు చేసే పలు సంక్షేమ పథకాలకు అర్హులను గుర్తించడం వంటి ప్రాథమిక విధులను వీఆర్‌ఏలు నిర్వర్తిస్తుంటారు. అలాగే, పోటీ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు అవసరమైన ధ్రువీకరణ పత్రాలు, ఈడబ్ల్యుఎస్‌లకు సంబంధించిన విచారణలు వంటి బాధ్యతలను కూడా గ్రామస్థాయిలో వీఆర్‌ఏలే నిర్వర్తిస్తుంటారు. అవసరమైన వ్యక్తులు దరఖాస్తుదారులపై క్షేత్ర స్థాయిలో విచారణ జరిపి మీ సేవ ద్వారా వారికి ధ్రువీకరణ పత్రాలను రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్లు మంజూరు చేస్తుంటారు. ప్రభుత్వ ఉద్యోగులతో ≫7



## కాంగ్రెస్ మెగార్యాలీ వాయిదా

**న్యూఢిల్లీ, ఆగస్టు 18:** కాంగ్రెస్ పార్టీ ధరలపెరుగుదలకు నిరసనగా నిర్వహించతలపెట్టిన మెగా ర్యాలీనివాయిదా వేసింది. ఈనెల 28నుంచి సెప్టెంబరునాలుగువరకూ ఈ ర్యాలీ జరగాల్సి ఉంది. అయితే దేశంలో కొవిడ్‌కేసులు పెరుగుతున్నందున ఈర్యాలీని వాయిదావేస్తున్నట్లు ప్రకటించారు. 3500 కిలోమీటర్ల భారత్‌జోడో యాత్రను వాయిదావేసింది. వాస్తవానికి ఈ నెల 28వ తేదీనుంచి ఈ యాత్రను ప్రారంబించాల్సి ఉంది. జమ్ముకాశ్మీర్‌నుంచి కన్యాకుమారివరకూ జరిగే ఈ యాత్రలో రాహుల్‌గాంధీ సైతం పాల్గొంటారు. ఢిల్లీలో బయలుదేరే ర్యాలీనుద్దేశించి ఢిల్లీలో ప్రసంగించిన తర్వాతమూడురోజులకు రాహుల్ గాంధీ ర్యాలీలో పాల్గొంటారు. అంటే సెప్టెంబరుఏడోతేదీ ఈ యాత్రలోపాల్గొంటారని తేలింది. ఈ పాదయాత్ర 3500 కిలోమీటర్ల మేర 12 రాష్ట్రాల్లో జరుగుతుంది. అలాగే మరో రెండు కేంద్రపాలితప్రాంతాల్లోను జరుగుతుంది. కొవిడ్ పరిస్థితుల దృష్ట్యా కాంగ్రెస్ పార్టీ మెహంగై పార్‌హల్లాబోల్ ర్యాలీని న్యూఢిల్లీలోని రామ్‌లీలామైదాన్‌కే పరిమితంచేసింది. ఇపుడు ఆగస్టు 28వ తేదీనుంచి సెప్టెంబరు నాల్గవ తేదీకి వాయిదావేసింది.

# 200 ఊళ్లు ఇంకా నీళ్లలోనే

**భద్రాచలం, ప్రభాతవార్త:** భద్రాచలం వద్ద గోదావరి ఉగ్రరూపం దాల్చి ప్రవహిస్తూ గత రెండు రోజుల నుండి నెమ్మదిగా తగ్గుముఖం పట్టి గురువారం రాత్రి 9 గంటలకు 51.6 అడుగులకు చేరుకుని ప్రవహిస్తున్నది. భద్రాచలం గోదావరి నుండి 13.49.465 క్యూసెక్కుల నీరు దిగువ ప్రాంతంనకు ప్రవహిస్తుంది. అయితే భద్రాచలం వద్ద గోదావరి 53 అడుగుల నుండి తగ్గి ప్రవహించడంతో అధికారులు చివరి ప్రమాద హెచ్చరికను ఉపసంహరించారు. కానీ రెండవ ప్రమాద హెచ్చరిక కొనసాగుతున్నట్లు తెలియజేశారు. గోదావరి చరిత్రలో ఇంతవరకు కనివిని ఎరుగని రీతిలో గత 43 రోజుల పైబడి గోదావరి విశ్వరూపం దాల్చి ప్రవహిస్తూ అటు ముంపు మండలాల ప్రజలను ఇటు భద్రాచలం డివిజన్‌లోని ఏడు మండలాల ప్రజలను అతలాకుతలం చేస్తూ వారి జీవితాలను చింద్రవదకు గురిచేస్తున్నది. అంతేకాకుండా 9 రోజుల నుండి గోదావరి ఉగ్రరూపం దాల్చి రెండునుండి మూడవ ప్రమాదహెచ్చరిక వరకు ప్రవహిస్తూ సుమారు 200ల గ్రామాలను జలదిగ్భంధం చేశాయి.



భద్రాచలం వద్ద గోదారికి కొనసాగుతున్న రెండో ప్రమాద హెచ్చరిక

భద్రమైన ముంపు బాధితుల జీవితాలు

సొంతగూడు లేక అడవి బాట పట్టిన బాధితులు

ఇప్పటికి భద్రాచలం నుండి దుమ్ముగూడెం, చర్ల, వెంకటాపురం రహదారులపై వరద నీరు ప్రవహించడంతో రాకపోకలు పూర్తిగా స్థంబించి పోయాయి. అదేవిధంగా భద్రాచలం నుండి ఛత్తీస్ఘడ్, ఒడిస్సా, మహారాష్ట్ర వెళ్ళు వాహనాలు పూర్తిగా భద్రాచలం వద్ద నిలిచిపోవడంతో వారికి తిండి లేక దాతల వైపు దీనంగా చూసే పరిస్థితి నెలకొంది. పోలవరం ముంపు మండలాల ప్రజల ధీనస్థితి అగమ్యగోచరంగా తయారయ్యింది. గత మూడు రోజుల క్రితం ముంపు మండలమైన ఎటపాక మండలంలో జాతీయ రహదారిపై నిలిపిన లారీని వరద నీరు చుట్టుముట్టడంతో చేసేదేమి లేక లారీలోని సామాగ్రిని చుట్టు పక్కల ప్రజలను పిలిచి ఉచితంగా తీసుకెళ్ళమని లారీ డ్రైవర్ కోరడం జరిగింది. అంటే దీనిని బట్టి ఈ రహదారుల వెమ్మల ప్రయాణించడానికి ముందు ముందు ఇతర రాష్ట్రాల వాహనాలు కానీ, ముంపు మండల ప్రజలు కానీ భయపడాల్సిన పరిస్థితులు ఏర్పడినవి. ఇంత జరుగుతున్న వీరి పట్ల పాలక పక్షాలు కరుణించకపోవడం చాలా దారుణమని ≫7

## సోనియా అపాయింట్‌మెంట్ కోరిన కోమటిరెడ్డి, శశిధర్‌రెడ్డి

7లో

## సెస్ విద్యుత్ సిబ్బంది నిరసన బాట

నిలిచిపోయిన కరెంటు బిల్లులు

21 నుండి సంపూర్ణ సమ్మె

**హైదరాబాద్, అగస్టు 18, ప్రభాతవార్త:** తమ డిమాండ్ల సాధనకై తెలంగాణలోని సిరిసిల్ల సహకార విద్యుత్ సరఫరా సంఘం (సెస్) పరిధిలోని సిబ్బంది సమ్మె బాట పట్టారు. విద్యుత్ సిబ్బంది సమ్మె బాట పట్టడంతో వినియోగదారులకు ఈ నెలలో పంపిణీ చేయాల్సిన కరెంటు బిల్లులు అంద లేదు. దీంతో జూలై నెలకు సంబంధించి 14.70 కోట్ల రూపాయల మేర విద్యుత్ బిల్లులు నిలిచిపోయాయి. దీంతో జూలై నెలలో వచ్చిన కరెంటు బిల్లుల ప్రకారం ఈ నెలలో చెల్లించాలని సెస్ అధికారులు వినియోగదారులకు విజ్ఞప్తి చేస్తున్నారు. సిరిసిల్ల సహకార విద్యుత్ సరఫరా సంఘం పరిధిలో 147 మంది అసిస్టెంట్ హెల్పర్లు తమకు పదోన్నతులు కల్పించాలని డిమాండ్ చేస్తూ గత నెలలో సంఘం అధికారులకు సిమ్ కార్డులను వాపస్ ఇచ్చారు. అంతేకాకుండా ప్రతీ రోజూ నిరసనలు తెలుపుతున్నారు. హెల్పర్లు సైతం వినియోగదారుల కరెంటు వాడకానికి సంబంధించి రీడింగ్ తీయ లేదు. దీంతో వినియోగదారులకు బిల్లులు పంపిణీ కాలేదు. హెల్పర్ల సమస్యను సైతం సహకార సంఘం అధికారులు పట్టించుకోకపోవడంతో సమస్య మరింత జటిలమైంది. కాగా సిరిసిల్ల సహకార విద్యుత్ సరఫరా సంఘం పరిధిలో 22 ≫7

# సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ తెలంగాణ సంపద



సభలో ప్రసంగిస్తున్న మంత్రి గంగుల కమలాకర్, వేదికపై మంత్రులు శ్రీనివాస్‌గౌడ్, శ్రీనివాస్‌యాదవ్, రాష్ట్ర బిసి కమిషన్ ఛైర్మన్ వకుళాభరణం, సంక్షేమ శాఖ ప్రత్యేక కార్యదర్శి బుర్రా వెంకటేశం తదితరులు

- అధికారికంగా నిర్వహించిన జయంత్యుత్సవంలో
- మంత్రులు గంగుల కమలాకర్, శ్రీనివాస్‌గౌడ్, తలసాని

**హైదరాబాద్ (రవీంద్రభారతి), ఆగస్టు 18, ప్రభాతవార్త :** సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ ఏ ఒక్క కులానికి చెందినవాడు కాదని, బడుగు బలహీన వెనుకబడిన జాతుల అభ్యున్నతి కోసం అహర్నిశలు పోరాడిన మహోన్నత నాయకుడని, ఆయన కేవలం గౌడకులానికే కాదు యావత్ తెలంగాణ ఆస్తి, సంపదని, పాపన్న స్ఫూర్తిగా ముఖ్యమంత్రి కెసిఆర్ పాలనను అందిస్తున్నారని వెనుకబడిన తరగతుల సంక్షేమ, పౌర సరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. రాష్ట్ర బిసి సంక్షేమశాఖ ఆధ్వర్యంలో సర్దార్ పాపన్న 372వ జయంతి వేడుకలను గురువారం రవీంద్రభారతిలో మంత్రి శ్రీనివాస్‌గౌడ్ సభాధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు గంగుల కమలాకర్, తలసాని శ్రీనివాస్‌యాదవ్, రాష్ట్ర బిసి కమిషన్ ఛైర్మన్ వకుళాభరణం కృష్ణమోహన్‌రావు, సభ్యులు ఉపేంద్ర, కిషోర్‌గౌడ్, సంక్షేమ శాఖ ప్రత్యేక కార్యదర్శి బుర్రా వెంకటేశం తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కమలాకర్ మాట్లాడుతూ పాపన్నగౌడ్ సాహసమే ఊపిరిగా, ధైర్యమే ఆయుధంగా బడుగు బలహీన బహుజనుల్ని చైతన్యవంతం చేసిన మహావీరుడని స్మరించుకున్నారు. గత పాలకులు ఎన్ని దరఖాస్తులిచ్చి దండంపెట్టినా ఏఒక్కరూ పట్టించుకోలేదని, ముఖ్యమంత్రి కెసిఆర్ పాపన్న స్ఫూర్తితో సుపరిపాలన అందిస్తున్నారని గుర్తుచేశారు. నగరంలో వేలకోట్ల విలువైన 85 ఎకరాల భూమిని బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలు ఆత్మగౌరవంగా బతకాలన్న సదుద్దేశంతో ఆయా కుల సంఘాలకు ఆత్మగౌరవ భవనాల నిర్మాణానికి కోట్ల రూపాయల నిధులను మంజూరు చేశారన్నారు. గౌడసంఘాలన్నీ ఏకమై వారికి కేటాయించిన 5ఎకరాలు, 5కోట్ల నిధులతో ఆత్మగౌరవ భవనాన్ని నిర్మించుకోవాలని సూచించారు.

మంత్రి వి.శ్రీనివాస్‌గౌడ్ అధ్యక్షోపన్యాసంలో బహు జనుల ఆశాజ్యోతి, సంపూర్ణ ప్రతీక సర్దార్ పాపన్నగౌడ్ అని, సర్వాయి అనే పేరు తన సైన్యాధ్యక్షుడై అమరుడైన రజకుని పేరును కలుపుకొని పోరాడిన సమైక్య పోరాటయోధుడని కొనియాడారు. 33 కోటలు జయించడమే కాకుండా గోల్కొండ కోటతోపాటు మొగలులు ఆక్రమించిన కాకతీయుల కోటను కైవసం చేసుకున్నాడని, అన్ని బిసి కులాలను ఐక్యంచేసి రాజ్యాధికారం అందించారని గుర్తుచేశారు. సర్వాయి పాపన్న జయంతిని అధికారికంగా నిర్వహిద్దామని ముఖ్యమంత్రి కెసిఆర్‌ను అడగ్గానే అంగీకరించారని, పాపన్న 372వ జయంతిని మొదటిసారిగా తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం గర్వకారణంగా ఉందన్నారు.

మంత్రి తలసాని శ్రీనివాసయాదవ్ మాట్లాడుతూ ఏడుదశాబ్దాలు బడుగు బలహీనవర్గాల చరిత్రను గత ప్రభుత్వాలు, నాయకులు చెరిపివేసే ప్రయత్నాలు చేశారని ధ్వజమెత్తారు. పాపన్న నాటి ప్రభుత్వాలు బలవంతంగా శిస్తులు వసూలు చేస్తుంటే తిరగబడి బడుగు బలహీన బహుజనవర్గాల్ని ఏకంచేసి రాజ్యాధికారం సాధించారన్నారు. త్యాగనిరతికి, సాహసానికి నిదర్శనం, మారుపేరైన సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ ఆత్మీయ ఆత్మగౌరవ సమ్మేళనానికి దిక్సూచి అని వకుళాభరణం కృష్ణమోహన్‌రావు అన్నారు.

చివరిగా పలువురు గౌడ, బిసి సంఘాల నాయకులు మాట్లాడుతూ పాపన్న విగ్రహాన్ని ట్యాంక్‌బండ్‌పై పెట్టాలని, జనగామ జిల్లాకు పాపన్న జిల్లాగా నామకరణ చేయాలని, సికిందరాబాద్ రైల్వేస్టేషన్‌కు సర్దార్ పాపన్న పేరును పెట్టాలని, ప్రతీ జిల్లాల్లో, ప్రధాన కూడళ్లలో పాపన్న విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని, ఏర్పాటు చేసుకొనేందుకు సదుపాయాలు కల్పించాలని కోరారు. అంతేకాక ఆయన జీవితచరిత్ర పాఠ్యాంశంగా రాష్ట్ర, సిబిఎస్ఈ సిలబస్‌లలో చేర్చాలని డిమాండ్ చేశారు.

## తడిగుడ్డతో గొంతుకోసే రకం కెసిఆర్

### ఆయన కుటుంబాన్ని తరిమికొడతాం

### ప్రజాసంగ్రామ యాత్రలో బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్



**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ:** తడిగుడ్డతో గొంతుకోసే రకం కేసీఆర్ అని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, ఎంపి బండి సంజయ్ విమర్శించారు. బీజేపీ పార్టీ పిలుపుమేరకు ప్రజా సంగ్రామ యాత్రలో రాష్ట్ర అధ్యక్షులు, ఎంపి బండి సంజయ్ పాదయాత్ర జనగామ జిల్లాకు గురువారం సాయంత్రం చేరుకుంది. ఈ సందర్భంగా స్థానిక బీజేపీ నాయకులు డప్పుచప్పుళ్ల మధ్య, బాణాసంచా పేలుస్తూ, మహిళలు మంగళహారతులతో ఘనస్వాగతం పలికారు. అనంతరం జనగామ చౌరస్తాలో ఏర్పాటు చేసిన బహిరంగసభలో బండి సంజయ్ మాట్లాడుతూ బీజేపీ ప్రజాసంగ్రామ యాత్రతో టీఆర్ఎస్ పీఠాలు కదిలిపోతున్నాయని, టీఆర్ఎస్ పాలనను బొందపెడదామని, కేసీఆర్ కుటుంబాన్ని తరిమికొడదామని ప్రజలు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. తడిగుడ్డతో గొంతుకోసే రకం కేసీఆర్ హైదరాబాద్‌లో బలప్రదర్శనకు సిద్ధమా అని సవాల్ విసిరారు. పాదయాత్రను అడ్డుకునే టీఆర్ఎస్ ఎమ్మెల్యే నియోజకవర్గాల్లో గల్లీ గల్లీ తిరుగుతామన్నారు. కేసీఆర్‌ను దించేందుకు ఇదే చివరి ఉద్యమం కావాలన్నారు. బెస్ట్ పర్సన్ ఆఫ్ ఇంఇయా నరేంద్రమోదీ అని, వేస్ట్‌ఫెలో ఆఫ్ ఇండియా కేసీఆర్ అని విమర్శించారు.

## శశిధర్‌రెడ్డి ఓపికమంతుడు

### మనస్తాపంతో ఉన్నారు.. రేవంత్‌రెడ్డి

### సర్దుకుపోవాలి: సీనియర్ నేత రేణుకాచౌదరి

**హైదరాబాద్, ఆగస్టు 18, ప్రభాతవార్త:** కాంగ్రెస్ సీనియర్ నేత మర్రిశశిధర్‌రెడ్డి ఓపికగా ఉండే వ్యక్తి అని ఆ పార్టీ మరో సీనియర్ నేత రేణుకా చౌదరి అన్నారు. గురువారం ఆమె మీడియాతో మాట్లాడారు. శశిధర్‌రెడ్డికి ఏదో మనసుకు బాధ అనిపించి మాట్లాడి ఉంటారన్నారు. సమస్యలు సర్దుకుంటాయన్నారు. టిపిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డే సర్దుకు పోవాలన్నారు. అన్ని పార్టీల్లో మనస్పర్థలు ఉంటాయన్నారు. త్వరలోనే పరిస్థితి చక్క బడుతుందన్నారు. కాంగ్రెస్‌లో పరిణామాలు సహజమని, కొత్తేం కాదన్నారు. బిజెపిలో కూడా చాలా సమస్యలు, నేతల మధ్య విభేదాలు ఉన్నాయన్నారు. మాజీ మంత్రి, నితిన్ గడ్కారి లాంటి వాళ్లనే బిజెపి పక్కన పెట్టిందన్నారు. పార్టీలో సీనియర్‌లను అవమానించే శక్తిమాన్ ఎవరూ లేరన్నారు. ఎవరైనా అవమానిస్తే దుమారం ఎలా లేపాలో మాకు తెలుసునన్నారు. ఖమ్మంలో తనను ఎదురించే మొనగాడు ఎవరూ లేదన్నారు. కోమ టిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి బయటకు వెళ్లడం బాధకరం అన్నారు. మునుగోడులో కాంగ్రెస్ గెలుపు ఖాయం అన్నారు. తెలంగాణలోనూ కాంగ్రెసన పార్టీ అధికారలోకి వస్తుందన్నారు.

## ఆలోచించి మాట్లాడండి

### శశిధర్‌రెడ్డి వ్యాఖ్యలపై అద్దంకి దయాకర్ స్పందన

**హైదరాబాద్, ఆగస్టు 18, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీలో నేతల మధ్య ముసులం కొనసాగు తూనే ఉంది. బుధవారం సీనియర్ నేత మర్రి శశిధర్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై ఆ పార్టీకి చెందిన మరో నేత అద్దంకి దయాకర్ స్పందించారు. గురువారం అద్దంకి దయాకర్ మీడి యాతో మాట్లాడారు. కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మాణికంఠాగూర్, పిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డిపై మాట్లాడే సమయంలో కాంగ్రెస్ పార్టీ గౌరవం తగ్గేలా మాట్లాడటం సరికాదన్నారు. మేము చేసిన కామెంట్స్ పెద్దదిగా చేయకుండా సద్దుమణిగే విధంగా ఉంటే బాగుండేదన్నారు.

## సీనియర్లు, జూనియర్ల మధ్య గ్యాప్ ఉంది

### కలిసి మాట్లాడుకుందాం రండి

### మాణికంఠాగూర్, రేవంత్ తీరును వ్యతిరేకిస్తూ అధిష్ఠానానికి ఏలేటి మహేశ్వర్‌రెడ్డి లేఖ

**హైదరాబాద్, ఆగస్టు 18, ప్రభాతవార్త:** రాష్ట్ర పార్టీలో సీనియర్లు, జూనియర్ల మధ్య గ్యాప్ ఉందని కలిసి మాట్లాడుకుందాం రావాలని ఎఐసిసి కార్యక్రమల అమలు కమిటీ కమిటీ చైర్మన్ ఏలేటి మహేశ్వర్‌రెడ్డి అన్నారు. ఏ మైనా సమస్యలు ఉంటే చర్చించుకుందామని పిలిచినట్లు సమాచారం. ఈ విష యంలో మహేశ్వర్‌రెడ్డి స్పందిస్తూ జగ్గారెడ్డి, వెంకటరెడ్డిలతో సమస్యలు ముగిసాయని, ప్రస్తుతం మర్రి శశిదర్‌రెడ్డితో కలిసి మంతనాలు చేస్తున్నా మ న్నారు. రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మణికం ఠాగూర్, టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి తీరును వ్యతిరేకిస్తూ లేఖ రాసినట్లు తెలిసింది. దీనిపై స్పందించిన మహేశ్వర్‌రెడ్డి ఏఐసిసి కార్యక్రమల అమలు కమిటీ చైర్మన్‌గా తన పని తాను చేస్తున్నానని, రెగ్యులర్‌గా ఢిల్లీకి పంపుతానని, బుధవారం పంపాల్సిన నివేదిక గురువారం పంపానే తప్ప ఫిర్యాదు కాదన్నారు.

## విమానాశ్రయంలో 435 గ్రా. బంగారం పట్టివేత


పట్టుబడిన బంగారం

**శంషాబాద్, ఆగస్టు 18, ప్రభాతవార్త:** హైదరాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో గురువారం కస్టమ్స్ అధికారులు 23లక్షల రూపాయల విలువైన బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు. గురువారం షార్జా నుండి వచ్చిన ఓ ప్రయాణికుడు అక్రమంగా బంగారాన్ని రవాణా చేస్తున్నట్టు అనుమానించిన కస్టమ్స్ అధికారులు అతని లగేజిని తనిఖీ చేయగా అందులో 435 గ్రాముల బంగారం లభించింది. ఎలక్ట్రికల్ పరికరంలో బంగారాన్ని దాచి అక్రమంగా తరలిస్తుండగా పసిగట్టి పట్టుకున్నారు. స్వాధీనం చేసుకున్న బంగారం విలువ 23లక్షల 14వేల రూపాయలు ఉంటుందని తెలిపారు. బంగారాన్ని స్వాధీనం చేసుకొని నిందితున్ని అదుపులోకి తీసుకున్నారు.

## త్వరలో సినీ షూటింగ్స్ మొదలు

### మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్‌తో అగ్రిమెంట్

### ఒటటిల్లో 8 వారాల తర్వాతే సినిమాలు

### ప్రొడ్యూసర్ల గిల్డ్ నిర్ణయం

**హైదరాబాద్, ఆగస్టు 18, ప్రభాతవార్త:** సినిమా నిర్మాణ వ్యయాన్ని నియంత్రించాలని చేస్తున్న సమ్మెకు త్వరలోనే ముగింపు పలికే అవకాశాలు కన్పిస్తున్నాయి. అలాగే థియోటర్లలో సినిమా విడుదలైన 8 వారాల తర్వాతనే ఓటీటీల్లో ప్రారంభించాలని నిర్మాతలు అందరూ ఏకాభిప్రాయానికి వచ్చారు. అయితే వీపీఎఫ్ చార్జీలపై ఎటువంటి నిర్ణయం తీసుకోలేదు. హైదరాబాద్ ఫిల్మ్‌నగర్‌లోని తెలుగు ఫిల్మ్ ఛాంబర్‌లో గురువారం ప్రొడ్యూసర్స్ గిల్డ్ (నిర్మాతల మండలి) తరపున నిర్మాత దిల్‌రాజు మీడియా సమావేశంలో మాట్లాడుతూ ప్రస్తుతం చిత్ర పరిశ్రమలో నెలకొన్న సమస్యలను ఒక్కోదాన్ని పరిష్కరించుకుంటూ త్వరలోనే షూటింగ్స్ మొదలు పెడతామని భావిస్తున్నట్లు చెప్పారు. అలాగే నిర్మాణ వ్యయం తగ్గించేందుకు ఎలా వ్యవహరించాలో మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ (మా)తో ఒక అగ్రిమెంట్ చేసుకున్నామని తెలిపారు. నిర్మాతలు అడిగిన ప్రశ్నలకు మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ సానుకూలంగా స్పందించిందన్నారు. దర్శకులు, ఇతర సాంకేతిక నిపుణులతో చర్చలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. సినిమా నిర్మాణ వ్యయంలో వృధా ఖర్చులను ఎలా తగ్గించుకోవాలో అనేదానిపై వారితో చర్చిస్తున్నామని వివరించారు. మరో రెండు మూడు రోజుల్లో అన్ని అంశాలు ఒక కొలిక్కి వస్తాయని చెప్పారు. ఫిల్మ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్‌తో కూడా చర్చలు పూర్తి అయ్యాయని వెల్లడించారు. ఒకటి రెండు సమస్యలు ఉన్నాయని, వాళ్ల అడుగుతున్న వేతనాలకు నిర్మాతలు ఇంచుమించు దగ్గరగా ఉన్నారని తెలియచేశారు. వర్కింగ్ కండిషన్స్ గురించి కొంత స్పష్టత రావాల్సి ఉందన్నారు. అది కూడా ఒకటి రెండు రోజుల్లో కొలిక్కి వస్తుందని తెలిపారు. తుది సమావేశంలో ఒక నిర్ణయం తీసుకుంటామన్నారు. అయితే ఈలోగానే షూటింగ్స్ మొదలవుతాయన్న వార్తలు వస్తున్నాయని, వాటిలో ఎంత మాత్రం నిజం లేదని చెప్పారు. కాగా ఓటీటీలో సినిమా విడుదల చేసే విషయమై నిర్మాతలందరూ ఒక నిర్ణయానికి వచ్చామని వెల్లడించారు.

ఇక నుండి విడుదలయ్యే ప్రతీ సినిమా 8 వారాల తర్వాతే ఓటీటీలో ప్రారంభించాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఇప్పటి వరకూ అగ్రిమెంట్ పూర్తయిన వాటిని కూడా పరిశీలిస్తున్నామన్నారు. ప్రస్తుతం విడుదలకు సిద్ధమవుతున్న, షూటింగ్‌లు జరుపుకొంటున్న సినిమాలన్నీ థియోటర్‌లో విడుదలైన 8 వారాలు అంటే 50 నుండి 60 రోజుల తర్వాతే ఓటీటీలో ప్రదర్శించబడతాయని పేర్కొన్నారు. అలాగే థియోటర్, మల్టీప్లెక్స్‌లలో టికెట్ ధరలు, తినుబండారాల ధరలు ప్రేక్షకులకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలి కోరామని తెలియచేశారు. అందుకు వాటి యాజమాన్యాలు సానుకూలంగా స్పందించాయన్నారు. ఈ విషయమై అతి త్వరలో ఎగ్జిబిటర్స్‌తో ఒక ఒప్పందం చేసుకోబోతున్నట్లు చెప్పారు. ఇక వీపీఎఫ్ చార్జీలపై ఇంకా ఎటువంటి నిర్ణయం తీసుకోలేదని చెప్పారు. బాలివుడ్ కూడా తెలుగు చిత్ర పరిశ్రమలో జరుగుతున్న సమ్మె, వాటి తాలూకా చర్చల వైపు ఆసక్తిగా చూస్తోందన్నారు. మనం తీసుకునే నిర్ణయాలను ఇతర భాషలకు చెందిన సినిమా వారు కూడా ఆచరించడానికి సిద్ధంగా ఉన్నారని తెలియచేశారు.

# ఏడేళ్లలో 240 కోట్ల మొక్కలు నాటాం

- పల్లె ప్రకృతి వనాల పేరిట 12,751 గ్రామాల్లో నర్సరీలు
- నెక్లెస్‌రోడ్‌లో గ్రాండ్ నర్సరీ మేళా ప్రారంభోత్సవంలో మంత్రి హరీశ్‌రావు


నెక్లెస్‌రోడ్‌లో గ్రాండ్ నర్సరీ మేళాను ప్రారంభించిన తర్వాత మాట్లాడుతున్న మంత్రి హరీశ్‌రావు

**హైదరాబాద్, ఆగస్టు 18, ప్రభాతవార్త:** పిల్లలకు మనమేమిచ్చినా ఇవ్వకపోయినా ..మంచి వాతావరణం ఆరోగ్యాన్ని ఇవ్వాలని ఆర్థిక, వైద్యఆరోగ్యశాఖ మంత్రి హరీష్‌రావు పిలుపు నిచ్చారు. ఆనందంగా ఉండాలంటే మంచి ప్రకృతి కావాలని, తల్లిదండ్రులు పిల్లల ప్రతి పుట్టినరోజుల మొక్కను నాటి సమాజానికి కానుకగా ఇవ్వాలని పిలుపునిచ్చారు. పెరుగు తున్న కాలుష్యాన్ని తగ్గించి, మంచి వాతావరణం భవిష్యత్ తరాలకు అందించడం ప్రతిపౌరుని బాధ్యత అని అన్నారు. ఈమేరకు గురువారం హైదరాబాద్ నెక్లెస్‌రోడ్‌లో 12వగ్రాండ్ నర్సరీ మేళా పేరుతో నిర్వహించిన ఆల్ ఇండియా హార్టికల్చర్, అగ్రికల్చర్ షోను మంత్రి హరీష్‌రావు ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మొక్కల పెంపకాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకుని పెద్దఎత్తున శ్రీకారం చుట్టిందన్నారు. భవిష్యత్ తరాలను దృష్టిలో పెట్టుకుని మొక్కల పెంపకం ఉద్యమంగా చేపట్టారని తెలిపారు. గత ఏడుఏళ్లుగా 240కోట్ల మొక్కలు నాటామని, ఈఏడాది మరో 20కోట్ల మొక్కలను నాటబోతున్నామని తెలిపారు. రాష్ట్ర విస్తీర్ణంలో 24శాతంఉన్న పచ్చదనాన్ని సర్కారు చేపట్టిన హరితహారంతో 7.6శాతం గ్రీన్ కవర్ పెరిగి 31.6శాతానికి చేరిందని ఇటీవల కేంద్ర అటవీశాఖ లెక్కలు తేల్చాయన్నారు. రాష్ట్రంలో 12,751 గ్రామాల్లో పల్లె ప్రకృతి వనాల పేరిట నర్సరీలు ఏర్పాటు చేసిన ఒకేఒక రాష్ట్రం తెలంగాణ అని చెప్పారు. అడవులు పునరుజ్జీవం చేశారని ఈనెల 21న భారత వజ్రోత్సవాల్లో భాగంగా పెద్దఎత్తున ఫ్రీడం పార్కులను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. 85శాతం మొక్కలు బతికేలా చర్యలు తీసుకుంటున్నామని, గ్రీన్‌టాక్స్ పెట్టి ప్రత్యేకంగా ప్రకృతి వనాల పెంపకానికి తోడ్పాటు అందిస్తున్నామన్నారు.

# గాంధీ సినిమా ప్రదర్శనపై ఇతర రాష్ట్రాల ఆసక్తి

### సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనర్ అరవిందకుమార్ వెల్లడి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 18:** స్వతంత్ర భారత వజ్రోత్సవాల సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో పాఠశాల విద్యార్థులకు ప్రదర్శిస్తున్న గాంధీ సినిమా ప్రదర్శనపై దేశంలోని పలు రాష్ట్రాల ఉన్నతాధికారులు ఆసక్తి చూపి ఆ ప్రదర్శన విధానంపై తెలుసుకుంటున్నారు. రాష్ట్ర ముఖమంత్రి కె.చంద్రశేఖరరావు ఆదేశాల కనుగుణంగా రాష్ట్రంలోని 552 సినిమా హాళ్ల ద్వారా దాదాపు 20 లక్షలకు పైగా విద్యార్థులకు గాంధీ సినిమా ఉచితంగా ప్రదర్శిస్తున్నారు. ఇంత పెద్ద స్థాయిలో ఉచితంగా ప్రదర్శించడం దేశంలోనే ఇది మొదటిసారి. గాంధీ సినిమా ప్రదర్శనకు తెలంగాణ రాష్ట్రం నుంచి అద్భుతమైన స్పందన రావడంతో చత్తీస్‌గఢ్, రాజస్తాన్, హిమాచల్‌ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వాలు గాంధీ చిత్రప్రదర్శన ఏర్పాటు చేసిన తీరుపై రాష్ట్ర ప్రభుత్వ అధికారులను అడిగి తెలుసుకుంటున్నారు. తెలంగాణ ప్రభుత్వం రెండు వారాల పాటు అంటే ఆగస్టు 8 నుంచి 22 వరకు నిర్వహిస్తున్న స్వతంత్ర్య భారత వజ్రోత్సవాలలో భాగంగా స్వాతంత్రోద్యమ స్ఫూర్తిని చాటి చెప్పే పక్షం రోజులు సాంస్కృతిక కార్యక్రమాలు, గాంధీ సినిమా ప్రదర్శన, బుక్ ఫెయిర్ నిర్వహించడం, ఫోటో ఎగ్జిబిషన్ వంటి అనేక ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తోంది. 75వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా నేటి తరం పిల్లలను స్వాతంత్ర్య పోరాటంపై చైతన్యవంతం చేసేందుకు జాతిపిత మహాత్మాగాంధీ బయోపిక్‌ను ప్రదర్శించాలని సిఎం కెసిఆర్ అధికారులను ఆదేశించగా, తెలంగాణ ప్రభుత్వం గాంధీ సినిమా ఉచిత ప్రదర్శనను ప్రారంభించింది. రోజుకు 2.50లక్షల మంది విద్యార్థులకు గాంధీ చిత్రాన్ని ప్రదర్శించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో దాదాపు 20లక్షల మంది స్కూళ్లకు వెళ్లే పిల్లల్లో దేశభక్తిని పెంపొందించేందుకు జాతిపిత జీవితచరిత్ర ఆధారంగా గాంధీ చిత్రాన్ని ఆగస్టు 09 నుంచి 11 వరకు, ఆగస్టు 16 నుంచి 21వ తేదీ వరకు రాష్ట్ర వ్యాప్తంగా 552 థియేటర్లలో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1.15 గంటల వరకు ప్రదర్శిస్తున్నారు. ఈ చిత్రం హిందీ, ఇంగ్లీష్ వెర్షన్‌లలో ప్రదర్శించబడుతుందని మున్సిపల్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, సమాచార పౌరసంబంధాల శాఖ కమిషనర్ అరవిందకుమార్ తెలియజేశారు.



# విద్యుత్ పంపిణీలో తెలంగాణ దేశంలోనే నం. 1

- సంస్థ ఆర్థిక పటిష్టతకు ఉద్యోగులు సమష్టిగా కృషి చేయాలి
- ట్రాన్స్‌కో, జెన్‌కో సిఎండి ప్రభాకర్‌రావు


అకౌంట్స్‌ఆఫీసర్స్ భవనం శంకుస్థానలో పాల్గొన్న సిఎండిలు ప్రభాకర్ రావు, రఘుమారెడ్డి, కార్యదర్శి అంజయ్య తదితరులు

**హైదరాబాద్, ఆగస్టు 18, ప్రభాతవార్త:** విద్యుత్ పంపిణీలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే నెంబర్‌వన్ స్థానంలో నిలిచిం దని అయితే ఆర్థికంగా పటిష్టత సాధించాల్సిన అవసర ముందని టిఎస్‌ట్రాన్స్‌కో, జెన్‌కో సిఎండి ప్రభాకర్‌రావు అన్నారు. ఈమేరకు గురువారం ఖైరతాబాద్ మింట్ కాంపౌండ్‌లో "విద్యుత్ అకౌంట్స్ ఆఫీసర్స్ అసోసియేషన్" నూతన భవన నిర్మాణపనుల శంకుస్థాపన కార్య క్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై టిఎస్ ఎస్‌పిడిసిఎల్ ఎండీ రఘుమారెడ్డి, జెఎండీ శ్రీనివాస్‌రావుతో కలిసి భూమిపూజలో పా ల్గొన్నారు. ఈ సందర్భంగా సిఎండి ప్రభాకర్ రావు మాట్లా డుతూ మీటర్స్ సేల్స్ పెంచడంతోపాటు, సాంకేతికతను మెరుగుపరుచు కుంటూ మరింత ముందు వెళ్లాలని సూచించారు. రెవెన్యూ అభివృద్ధి సాధించి నప్పుడే సంస్థలు అభివృద్ధిపథంలో నడు స్తాయని తెలిపారు. ట్రాన్స్‌మిషన్ డిస్ట్రిబ్యూషన్‌లో ముందు న్నామని ఫైనాన్స్‌యల్‌గా ముందుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. టిఎస్ఎస్‌పిడిసిఎల్ ఎండి రఘుమారెడ్డి మాట్లాడుతూ ఉద్యోగులు అందరూ కష్టపడి పనిచేసి సంస్థల అభివృద్ధికి పాటుపడాలని అన్నారు. అదేవిధంగా విద్యుత్ అకౌంట్స్ అధికారులు భవన నిర్మాణం ఏడాదిలోగా పూర్తి చేసుకుని ప్రారంభించుకోవాలన్నారు. విద్యుత్ అకౌంట్స్ అధికారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి పి.అంజయ్య మాట్లాడుతూ భవన నిర్మాణ భూమిపూజకు హాజరైన ప్రభాకర్‌రావుకు అలాగే భవన నిర్మాణానికి స్థలం కేటాయించిన టిఎస్ ఎస్‌పిడిసిఎల్ ఎండీ రఘుమారెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ విద్యుత్ రంగం రైతులకు, వినియోగదారులకు, పరిశ్రమలకు 24గంటల విద్యుత్ అందిస్తుందని ఈరంగం అగ్రగామిగా ఉందంటే సిఎండీ ప్రభాకర్‌రావు నిరంతర కృషి వల్లే సాధ్యమైందన్నారు. కేంద్ర ప్రభుత్వం తలపెట్టిన విద్యుత్‌రంగ సంస్కరణలు పేద, మధ్యతరగతి రైతులకు తీవ్రనష్టం కలిగించే విధంగా ఉందని భావించి ఆసంస్కరణలను అసెంబ్లీ సాక్షిగా తిప్పికొట్టిన సిఎం కెసిఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో డైరెక్టర్ హెచ్ఆర్‌డి అశోక్‌కుమార్, టిఎస్ఎస్‌పిడిసిఎల్ డైరెక్టర్లు శ్రీనివాస్‌రెడ్డి, స్వామిరెడ్డి, నర్సింహ్మారావు, పర్వతం, రెడ్‌కో ఎండీ జానయ్య, ఎస్‌పిడిసిఎల్ డైరెక్టర్ ఫైనాన్స్ తిరుపతిరెడ్డి, సివిఓ మురళీధర్‌రావు, సిఎఫ్ఓ అనురాధ, అలాగే అసోసియేషన్ అధ్యక్షులు అశోక్, షరీఫ్, శ్యామలరావు, పరమేష్, అనిల్, అనురాధ, వీరస్వామి, మురలయ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులచే తెలుగు సంక్షేమ భవనం ముట్టడి

### ఫీజు బకాయిలు చెల్లించాలి, స్కాలర్‌షిప్‌ల రేట్లు పెంచాలి

### రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య డిమాండ్


ప్రసంగిస్తున్న రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్ (సైఫాబాద్), ఆగస్టు 18, ప్రభాతవార్త:** ఇంజనీరింగ్, డిగ్రీ, పిజి తదితర కోర్సులు చదువుతున్న 14 మంది ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టి విద్యార్థులకు గత రెండు సంవత్సరాల ఫీజుల బకాయిలు 3300 కోట్లు తక్షణమే విడుదల చేయాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా స్కాలర్‌షిప్‌లు రెండు రెట్లు పెంచాలని రాజ్యసభ సభ్యుడు, జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం బిసిలకు బడ్జెట్ ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తున్నదని విమర్శించారు. తెలంగాణ బిసి విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో వేలాది మంది విద్యార్థులు గురువారం ఫీజుల బకాయిలు చెల్లించాలని, స్కాలర్‌షిప్‌లు పెంచాలని డిమాండ్ చేస్తూ తెలుగు సంక్షేమ భవనాన్ని ముట్టడించిన సందర్భంగా ఆయన ప్రసంగించారు. గత రెండు సంవత్సరాలుగా ఫీజుల బకాయిలను చెల్లించకపోవడంతో కళాశాలల యాజమాన్యాలు విద్యార్థులను ఫీజులు చెల్లించమని తీవ్రంగా వత్తిడి చేస్తున్నాయని, క్లాసుల నుంచి బయటకు పంపుతూ అవమానిస్తున్నాయని, దీంతో విద్యార్థులు మనోవేదనకు గురవుతున్నారని విచారం వ్యక్తం చేశారు. ర్యాంకులతో సంబంధ లేకుండా ప్రభుత్వం అందరికి పూర్తి ఫీజులు చెల్లించాలని ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఈ ముట్టడిలో బిసి నేతలు వేముల రామకృష్ణ, నీల వెంకటేష్, గుజ్జ కృష్ణ, లాల్ కృష్ణ, చంటి ముదిరాజ్, అనంతయ్య, నర్సింహ్మాగౌడ్, నికిల్, దీపిక తదితరులు పాల్గొన్నారు.

## 44వ జాతీయ రహదారిపై దోపిడీ దొంగలు హాల్‌చల్

### నలుగురు డ్రైవర్లపై కత్తులతో దాడి

**మెదక్, ఆగస్టు 18, ప్రభాతవార్త:** మెదక్ జిల్లా తూప్రాన్ 44వ జాతీయ రహదారిపై దోపిడి దొంగలు హాల్‌చల్ చేశారు. నలుగురు డ్రైవర్లపై కత్తులతో దాడి చేశారు. పట్టుకునేందుకు ప్రయత్నించిన పోలీసులపై రాళ్లతో దాడి చేశారు. మెదక్ జిల్లా తూప్రాన్ జాతీయ రహ దారి పక్కన దాబా హోటళ్ల వద్ద లారీల నుండి బ్యాటరీలు, సెల్ ఫోన్లు చోరీ చేస్తున్న దొంగల ముఠాను స్థానిక డ్రైవర్లు పట్టుకునేందుకు ప్రయత్నించడంతో కత్తులతో దాడి చేసి పరారయ్యారు. నిజామాబాద్ పట్టణానికి చెందిన అహమద్‌ఖాన్, అజారుద్దీన్, నోమల్ ఖాన్ అనే డ్రైవర్లకు తీవ్ర గాయాలయ్యాయి. వీరిని తూప్రాన్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. తూప్రాన్ పట్టణంలో రెండు బైకులు చోరీ చేసి వాటిపై జాతీయ రహదారిపై ఉన్న లారీల నుండి బ్యాటరీలు, సెల్ ఫోన్లు చోరీ చేసేందుకు ప్రయత్నించిన వ్యక్తులను లారీ డ్రైవర్లు పట్టుకునేందుకు ప్రయత్నించగా కత్తులతో దాడి చేసి పరారయ్యారు. విషయం తెలుసుకున్న తూప్రాన్ పోలీసులు నిందితులను పట్టుకు నేందుకు ప్రయత్నించగా పోలీసులపై రాళ్లతో దాడి చేశారు. ముగ్గురు నిందితులలో అర్జున్‌రెడ్డి, శ్రీహరి అనే ఇద్దరు దొంగలను పోలీసులు పట్టుకొని విచారిస్తున్నారు. మరో నిందితుడు పరార్ అయ్యాడు.

